ఓయూ పరిసరాల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట్: ఉస్మానియా యూనివర్సిటీ ఆటవీ ప్రాంతం నుంచి డీడీ కాలనీ వాసులకు ఎదురయ్యే పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి తెలిపారు. డీడీ కాలనీతో పాటు రామకృష్ణనగర్, మల్లికార్జుననగర్, న్యూ వినయాక్‌నగర్, రహత్‌నగర్ ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు పెరగడంతో వాటితో ఇళ్లలోకి పాములు, దోమలు పెద్ద ఎత్తున వ్యాపిస్తున్నాయని ఆమెకు స్థానికులు ఫిర్యాదులు చేశారు. యూనివర్సిటీ అధికారులతో చర్చించి చెట్ల కొమ్మలను తొలగించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు చర్యలు


చిలుకమ్మ బస్తీలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ కుమార్ గౌడ్

అంబర్‌పేట్: అంబర్‌పేట డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ అధికారులకు సూచించారు. డివిజన్‌లో చిలుకమ్మ బస్తీలో చేపట్టిన నూతన డ్రైనేజీ పైపులైన్ పనులు, సీసీ రోడ్ పనులను ఆయన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లవంగం ఆంజనేయులు, వీరేష్, శ్రీను నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా?

- ఉదయం 9.30 వరకు తెరుచుకోని బస్తీ దవాఖానా
- పల్స్‌పోలియో నిర్వహణపై స్థానికుల ఆగ్రహం


తాళం వేసిన బస్తీ దవాఖానా ముందు వేచి చూస్తున్న పోలియో చుక్కల సిబ్బంది

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్‌లోని ఈస్ట్ ఎంసీహెచ్ కాలనీలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో గల బస్తీ దావాఖానా తలపులు ఉదయం 9.30 అయినా తెరుచుకోలేదు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రికి చెందిన శ్రావణి, అనుషలు ఉదయం 7 గంటలకే మందులతో వచ్చారు. కానీ బస్తీ దావాఖానా తలపులు తెరవకపోవడంతో సుమారు రెండున్నర గంటలు వారు దవాఖానా బయటే వేచి ఉండాల్సి వచ్చింది. ఇక అనేక మంది తల్లులుపోలియో చుక్కలు వేసేందుకు వచ్చి తిరిగి వెళ్లిపోయారు. అసిస్టెంట్ స్టాఫ్ 9.30 గంటల తరువాత వచ్చి తలుపులు తెరవడంతో యధావిధిగా పోలియో చుక్కలు వేశారు. దీంతో స్థానిక బస్తీ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

రాజ్యాంగం, చట్టాలపై పూర్తి స్థాయి పట్టు సాధించాలి


లా గ్రాడ్యుయేట్స్‌తో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్

కాచిగూడ: రాజ్యాంగం, చట్టాల పట్ల పూర్తి స్థాయిలో పట్టు సాధించినప్పుడే న్యాయవాదులుగా రాణించగలుగుతారని ఇంటర్నేషనల్ సోషల్ జస్టిస్ ఫోరమ్ చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. లా గ్రాడ్యుయేట్స్‌తో కలిసి సుప్రీకంకోర్టు క్యాంపస్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దేశం, రాజ్యాంగం, న్యాయవ్యవస్థ ప్రమాదంలో పడిందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో ప్రజలకు రాజ్యాంగంపైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువ న్యాయవాదులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాదులు బాతు రమేష్, కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవోను సవరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో కనీస వేతనాల జీవోలను పెరిగిన ధరలకు అనుగుణంగా సవరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పని చేస్తున్న 1.20 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాల సవరణ చేసి అతి తక్కువగా వేతనాలు నిర్ణయించడం అత్యంత బాధాకరమన్నారు. ఈ నిర్ణయం వల్ల పెట్టుబడిదారులు, పారిశ్రామిక యాజమాన్యాలకు అత్యంత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. తక్కువ వేతనాలు నిర్ణయించి కార్మికులు కడుపులు కొట్టే చర్యలు మానుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియూ అధ్యక్షులు చుక్క రాములు, ఎస్.రమ తదితరులు పాల్గొన్నారు.

బహుజన సాంస్కృతిక విప్లవం రావాలి


సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నల్లా రాధాకృష్ణ

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బహుజన సాంస్కృతిక విప్లవం రావాల్సిన అవసరం ఉందని శరణం గచ్చామి చిత్రం డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమి తెలంగాణ రాష్ట్ర ఏడవ రాష్ట్ర సదస్సు రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ బహుజన సాహిత్యం ద్వారానే అసమానతలు లేని సమాజం ఏర్పడుతుందన్నారు. తమ అకాడమి దేశంలోని 27 రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోని 8 దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం మే 11న నేపాల్‌లోని బుద్ధుడి జన్మస్థలం అయిన లుంబినిలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ జేఏసీ జాతీయ చైర్మన్ పాస్టర్ జిలుకర రవికుమార్, అకాడమి జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ విజయలలిత పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీలు నిర్వహించే

సమయంలో అప్రమత్తంగా ఉండాలి


మహిళా దినోత్సవంలో డీసీపీ సాయిశ్రీ, డాక్టర్‌లు కౌసల్యచక్రవర్తి, శ్రీలేఖ, బుచ్చిరాజు, అనురాధ, శోభారాణి, జనార్ధన్, విజయలక్ష్మి

చిక్కడపల్లి: అసోసియేషన్ ఫర్ ఏపీ పెన్షనర్స్ సెటిల్డ్ ఎట్ హైదరాబాద్ ఉమెన్ వింగ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సిటీకల్చరల్ సెంటర్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవ ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆడిపాడి సందడి చేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుతులను ప్రదానం చేసారు. అనంతరం జరిగిన సమావేశంలో సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ల ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అసోసియేషన్ అధ్యక్షుడు నళినిమోహన్ మాట్లాడుతూ మహిళలు వంటింటి నుంచి అంతరిక్షణం వరకు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కౌసల్యచక్రవర్తి, డాక్టర్ శ్రీలేఖ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరాజు, ప్రముఖులు అనురాధ, శోభారాణి, జనార్ధన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం



పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ - ముషీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

అంబర్‌పేట్: పల్స్‌పోలియో పరిపూర్ణంగా నిర్మూలించేందుకు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం అంబర్‌పేట నియోజకవర్గంలోని ఆయా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. బాగ్ అంబర్‌పేట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దీప్తి పటేల్, డాక్టర్ హేమలత, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, డాక్టర్ హర్షశ్రీ పాల్గొన్నారు.

ముషీరాబాద్: పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేయించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ముషీరాబాద్ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ చిన్నారులకు చుక్కల మందులు వేశారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్‌రావు, డివిజన్ ఉపాధ్యక్షులు శంకర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు రహీం, ముచ్చకుర్తి ప్రభాకర్, పూసగోరఖ్‌నాథ్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్ యూపీహెచ్‌సీలో...

భోలక్‌పూర్ యూపీహెచ్‌సీలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముషీరాబాద్ సీనియర్ నాయకులు డి.శివముదిరాజ్ హాజరై చిన్నారులకు చుక్కల మందు వేశారు.

బాకారం బస్తీ దవాఖానాలో...

బాకారం బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో ఐఎన్‌టియూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లవెల్లి అంజిరెడ్డి చిన్నారులకు చుక్కల మందు వేశారు.


నెహ్రూ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..


బర్కత్‌పుర జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో..


కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ ..


నర్సింహబస్తీ బస్తీ దవాఖానలో ..


అడిక్‌మెట్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో..


దోమలగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ..

శ్రీరాముడు మానవాళికి ఆదర్శప్రాయుడు

చిక్కడపల్లి: శ్రీరాముడు ప్రపంచ మానవాళి అందరికి ఆదర్శప్రాయుడని వక్తలు పేర్కొన్నారు. వాల్మీకి విరచిత రామాయణం ప్రామాణిక గ్రంథమన్నారు. త్యాగరాయగానసభ కళాదీక్షితులు కళాదీక్షతులు కళావేదికలో ఆదివారం ప్రముఖ ప్రవచనకర్త అన్నదానం చిదంబరశాస్త్రికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ మహాకావ్యంలోని ధర్మ సూక్ష్మాలను వివరిస్తూ హనుమంతుడు రామ నామ జపంతో దైవత్వాన్ని పొందారన్నారు.

ప్రతి రోజూ వ్యాయామం చేయాలి

చిక్కడపల్లి: ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చునని కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం డివిజన్‌లోని పీపుల్స్ పార్కులో సీఎస్ఆర్ నిధులు రూ.11లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓపెన్ జిమ్‌కు ఆమె సంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పావనివినయ్‌కుమార్ మాట్లాడుతూ పార్కులో వ్యాయామం చేయడంతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చునన్నారు.

కుసుమహరనాథ ఆశ్రమంలో మాసోత్సవం


భజన చేస్తున్న కుసుమహరనాథ భక్తులు

నల్లకుంట: నల్లకుంట ప్రశాంత్‌నగర్‌లో గల కుసుమహరనాథ ఆశ్రమం ఆదివారం భక్తులతో పోటెత్తింది. మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలోని రాధాకృష్ణులు, కుసుమ హరనాధులకు ప్రత్యేక పూజలు, భజన నిర్వహించారు.

వివాహానికి వెళ్లిన బాలుడు మృతి

ముషీరాబాద్: శుభకార్యానికి వెళ్లిన ఓ బాలుడు మృత్యువాత పడడంతో భోలక్‌పూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాలు.. భోలక్‌పూర్ సిద్ధిక్‌నగర్‌కు చెందిన రుక్ముద్దీన్ కుమారుడు అఫీజ్(14) ఆదివారం ఉదయం కర్ణాటకలోని మనేలి ప్రాంతంలో బంధువుల వివాహానికి వెళ్లిన అఫీజ్ స్నేహితులతో కలిసి స్థానికంగా ఉన్న చెరువులో స్నానం చేసేందుకు దిగారు. నలుగురు చెరువులో దిగగా అందులో అఫీజ్‌కు ఈతరాదు. ప్రమాదవశాత్తు నీటిలో పడడంతో నీళ్లలో మునిగి పోయాడు. తోటి స్నేహితులు భయంతో చెరువులో నుంచి బయటకు పరుగులు తీసి స్థానికులకు సమాచారం ఇవ్వడంతో అఫీజ్ కోసం నీళ్లలో వెతికి బయటకు తీశారు. అప్పటికే అఫీజ్ మృతి చెందాడు.

ఆస్తి పన్నును సకాలంలో చెల్లించండి


ఆస్తి పన్ను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న మారుతీ దివాకర్

అంబర్‌పేట్: సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని జీహెచ్ఎంసీ సర్కిల్-16 డీఎంసీ మారుతీ దివాకర్ ప్రజలను కోరారు. ఆస్తి పన్ను వసూలు కోసం ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆస్తి పన్ను చెల్లింపుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అలాగే ఆస్తి పన్ను చెల్లింపుదారుల నుంచి పన్ను వసూలు చేశారు. ఆస్తి పన్నుకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తామను సంప్రదిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు.

సూర్యనగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవిచారి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ సూర్యనగర్ బస్తీలో ఆదివారం కార్పొరేటర్ కె.రవిచారి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగా వేస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. డ్రైనేజీ మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని జలమండలి డీజీఎంను కోరారు. బీజేపీ నాయకులు శ్రీనివాస్, రాహుల్, రవి, హర్షవర్ధన్‌గౌడ్, నాని, సుధాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బీమా సంస్థలను విలీనం చేయాలి


మాట్లాడుతున్న కె.వేణుగోపాల్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర ప్రభుత్వ రంగంలో ఉన్న నాలుగు బీమా సంస్థలను విలీనం చేసి ఒకే సంస్థగా ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనరల్ ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ రీజియన్ 12వ సాధారణ రజతోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా కె.వేణుగోపాల్ మాట్లాడుతూ నేషన్ ఇన్సూరెన్స్ కంపెనీ, న్యూ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఒరియెంటల్ ఇన్సూరెన్స్ యూనైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో పని చేస్తున్న వీటిని ఒకే గోడుగు కిందకు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా వివిధ బీమా రంగ సంస్థల్లో పని చేసి రిటైర్ అయిన వారికి ఎలాగైనా ఎల్ఐజీ, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులలో ఇస్తున్న విధంగా ఫ్యామిలీ పెన్షన్‌లు 30 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జె.గురుమూర్తి, రిజియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.బుచ్చిరెడ్డి, కె.విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి పాటుపడతా


సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్

ముషీరాబాద్: తనను సామాన్య కార్యకర్త నుంచి రాజ్యసభ సభ్యుడి స్థాయికి వచ్చేందుకు తోడ్పడిన ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతానని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. తన రాజ్యసభ కోటా నిధులతో ముషీరాబాద్ సమగ్ర అభివృద్ధికి పాటు పడతానని ప్రకటించారు. ఆదివారం సాయంత్రం ముషీరాబాద్‌లోని ఖుషీ ఫంక్షన్‌హాల్‌లో అభినందన సన్మాన సభ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ స్థానాలు గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనయాదవ్, వాజీద్‌హుస్సేన్, డి.కృష్ణ, అంజియాదవ్ పాల్గొన్నారు.

వినికిడి సమస్యను నిర్లక్ష్యం చేయొద్దు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వినికిడి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్లను సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ అన్నారు. ఆదివారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శబ్దకాలుష్యం నుంచి అందరినీ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అధిక శబ్దానికి ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు.

'నన్ను నీలోవెతికే నీ నేను' పుస్తకావిష్కరణ



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ కవి మామిడిపెల్లి మహి రచించిన 'నన్ను నీలోవెతికే నీ నేను' పుస్తకాన్ని ప్రజా కవి జయరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ .. ఈ పుస్తకాన్ని చదివితే మనిషిని మనిషి ప్రేమించడం ఎలా అనేది కూడా అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు వేణు ఉడుముల, ప్రముఖ దళితవాది శరత్‌చమార్, రచయిత మేస్సీ మార్గరేట్, అనితనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ఉద్యోగులు సమస్యలను పరిష్కరించుకోవాలి

కాచిగూడ: సమస్యల సత్వర పరిష్కారం కోసం ఉద్యోగులు, కార్మికులు అందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీఎన్జీవోస్ ఐపిఎం బ్రాంచి అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు, కార్యదర్శి ప్రదీప్ అన్నారు. ఆదివారం ఐపిఎంలోని అసోసియేషన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కొంత మంది ఉద్యోగ సంఘాల నేతలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

బజరంగ్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎర్రం శ్రీనివాస్


శ్రీనివాస్‌కు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు

కాచిగూడ: భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎర్రం శ్రీనివాస్‌ను నియమిస్తూ భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఆర్.లక్ష్మణ్ రావు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఆదివారం కాచిగూడలోని భజరంగ్ సేన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

చెవి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు


ఉచిత వైద్య పరీక్షలు అందిస్తున్న డాక్టర్ శ్రేయా మహేంద్ర

కాచిగూడ: చెవి సమస్యలను ప్రారంభ దశలో అశ్రద్ధ చేయొద్దని కన్సల్టెంట్ హెడ్ అండ్ నెక్ సర్జన్ డాక్టర్ శ్రేయా మహేంద్ర పేర్కొన్నారు. ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా సాయికృష్ణ సూపర్ స్పెషాలిటీ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలో ఉచిత చెవి పరిక్ష శిబిరాన్ని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా 115 మందికి ఉచిత వైద్య పరీక్షలు అందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


వాహనాలను తనిఖీ చేస్తున్న కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

కాచిగూడ: వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ సూచించారు. బర్కత్‌పుర చమన్, రెడ్డి ఉమెన్స్ కాలేజ్ రోడ్, వైఎంసీఏ రోడ్డు తదితర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనల పట్ల వాహనదారులకు అవగాహనకల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులను తప్పనిసరిగా ధరించాలన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటలకు సన్మానం


ఈటలను అభినందిస్తున్న వెంకటేశ్వర్ ముదిరాజ్

కాచిగూడ: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఆదివారం ఆయన నివాసంలో అఖిల భారత ముదిరాజ్ సంఘం జాతీయ అధ్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్‌కు ముదిరాజ్ సంఘం జ్ఞాపికను అందజేశారు.

ఆర్థిక పరిస్థితి మెరుగుపడకుండా సంక్షేమం అంటే సరికాదు


మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆర్థిక పరిస్థితి మెరుకుపడకుండా సంక్షేమం అంటే సరైంది కాదని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీకి రెండు జాతీయ అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అయితే ఆర్టీసీ కార్మికుల సంక్షేమాన్ని కూడా అవార్డు ప్రకటించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేసేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని ఆయన కోరారు. ప్రతి నాలుగు ఏళ్లకు ఒకసారి ఆర్టీసీలో వేతన సవరణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.